# రాజ్యాంగ సవరణలు-స్థానిక సంస్థల్లో మార్పులు

స్థానిక స్వపరిపాలనా సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలకు రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు ప్రారంభంలో అభ్యంతరాలు తెలిపాయి. కానీ తదనంతర కాలంలో 17 రాష్ట్రాలు 73, 74 రాజ్యాంగ సవరణలకు తమ ఆమోదాన్ని తెలిపాయి. రాష్ట్రాల అధికారాలను హరించివేయడానికే కేంద్రం ఈ సవరణలు చేస్తున్నదని, రాజీవ్‌గాంధీ ప్రభుత్వ కాలంలో రూపొందించిన 64, 65 సవరణల బిల్లుల మాదిరిగానే వీటినీ రూపొందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాలు భావించాయి.

స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కారణంగా క్రమబద్ధంగా ఎన్నికల నిర్వహణతో పాటు 275 అధికరణను అనుసరించి వాటి అభివృద్ధి కోసం నిధులు కేటాయించే అవకాశాన్ని ఈ సవరణలు కల్పించాయి. భారతదేశం అనుసరిస్తున్న సమాఖ్య విధానం కింది స్థాయిలో అమలు కావడానికి స్థానిక సంస్థలు ముఖ్య సాధనం వంటివి. ఎంతోకాలంగా ఎక్కువ అధికారాలు కావాలని డిమాండ్ చేస్తున్న రాష్ట్రాలు కూడా తమ పరిధిలోని స్థానిక సంస్థలకు అధికారాలను బదిలీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అందువల్ల 73, 74 రాజ్యాంగ సవరణలను రాష్ట్రాలు ఆమోదించాయని చెప్పొచ్చు.73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థల నిర్మాణంలో, నిర్వహణలో అనేక మార్పులు వచ్చాయి.

- 243వ అధికరణ నిర్వచనాలను తెలుపుతుంది
- 243-A గ్రామసభను గురించి పేర్కొంటుంది
- 243-B అధికరణ పంచాయితీ సంస్థల వ్యవస్థాపనను వివరిస్తుంది.
- 243-C అధికరణ పంచాయితీ సంస్థల నిర్మాణాన్ని వివరిస్తుంది.
- 243-D అధికరణ పంచాయితీ సంస్థల రిజర్వేషన్లను పేర్కొంటుంది.

**243-E అధికరణ:** స్థానిక సంస్థల పదవీ కాలంగురించి తెలుపుతుంది. పదవీ కాలాన్ని ఐదేళ్లుగా నిర్ణయించారు. పదవీ కాలం ముగియక ముందే వాటిని రద్దు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. మధ్యప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం అదేవిధంగా రద్దు చేసింది.

**243-F అధికరణ:** స్థానిక సంస్థలకు పోటీచేసే అభ్యర్థుల అర్హతలు, అనర్హతల గురించి పేర్కొంటుంది. పార్లమెంట్, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులకు వర్తించే అర్హతలన్నీ స్థానిక సంస్థల అభ్యర్థులకు కూడా వర్తిస్తాయి. వయస్సు విషయంలో మాత్రం స్థానిక సంస్థలకు 21 ఏళ్లుగా నిర్ణయించారు. అంతేకాకుండా స్థానిక సంస్థల్లో పోటీచేసే వారు సదరు సంస్థపరిధిలో ఓటరుగా నమోదైఉండాలి. ఈ చట్టం అమల్లోకి వచ్చిన ఏడాది తరువాత ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అనర్హులు.

**243-G అధికరణ:** రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా 29 అంశాలపై స్థానిక సంస్థలకు అధికారాలను బదిలీ చేయాలి. స్థానిక స్వపరిపాలన అనే అంశం రాష్ట్ర జాబితాలో ఉన్నందున అధికారాల బదిలీ రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఆధారపడి ఉంటుంది. పశ్చిమ బెంగాల్, కేరళ, కర్ణాటక మొత్తం అధికారాలను బదిలీ చేశాయి. ఆంధ్రప్రదేశ్‌లో నేటివరకు 20 అంశాలపై అధికారాలు బదిలీ అయ్యాయి.

**243-H అధికరణ:** స్థానిక సంస్థలు ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్లపై ఆధారపడ్డాయి. గ్రామపంచాయితీలు స్థానికంగా వేసే పన్నులు, విరాళాలు, స్థలాలు, భవనాలు అద్దెకివ్వడం ద్వారా ఆదాయాలు పొందుతున్నాయి. జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు పన్నులు విధించే అధికారాలు లేవు.

**243-I అధికరణ:** రాష్ట్రాల్లో ఫైనాన్స్ కమిషన్ల ఏర్పాటు గురించి పేర్కొంటున్నది. రాష్ట్రఫైనాన్స్ కమిషన్‌ను గవర్నర్ నియమిస్తారు. ఒక ఛైర్మన్ నలుగురు సభ్యులు ఉంటారు. కమిషన్ పదవీకాలం ఐదేళ్లు. అన్ని రాష్ట్రాలు ఈ కమిషన్‌లను ఏర్పాటు చేశాయి. ఆంధ్రప్రదేశ్‌లో 1994లో మొదటిసారిగా ఈ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. మొదటి ఛైర్మన్‌గా ప్రొ॥లక్ష్మణస్వామి పనిచేశారు. ప్రస్తుత ఛైర్మన్ ప్రొ॥ఎం. సత్యనారాయణరావు. రాష్ట్ర సంఘటిత నిధి నుంచి స్థానిక సంస్థలకు అందాల్సిన సహాయక నిధుల గురించి పేర్కొనడంతో పాటు గవర్నర్ కోరికను అనుసరించి రాష్ట్రప్రభుత్వం వనరుల సమీకరణకు అవసరమైన సలహాలు ఫైనాన్స్ కమిషన్ ఇస్తుంది.

**243-J ఆడిటింగ్:** పంచాయితీరాజ్ సంస్థలు తమ పని విధానంలో చేసే ఖర్చులను, ఖాతాలను తనిఖీ చేసే విధానాన్ని తెలుపుతుంది. కాగ్ కాకుండా ప్రస్తుతం శాఖాపరమైన,సాధారణ ఆడిటింగ్ చేస్తున్నారు.

**243-K:** రాష్ట్రాల ఎన్నికల కమిషన్ – స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్లను ఏర్పాటు చేయాలని పేర్కొంటున్నది. కమిషన్‌ను గవర్నర్ నియమిస్తారు. కమిషనర్ పదవీకాలం ఆరేళ్లు లేదా 62 ఏళ్ల వయస్సు. కేంద్ర ఎన్నికల కమిషనర్‌ను తొలగించిన విధంగానే రాష్ట్రపతి రాష్ట్ర అధికారిని తొలగిస్తారు.

**243-L:** అధికరణను అనుసరించి కేంద్రపాలిత ప్రాంతాల్లో పంచా

SAKSHI

యితీ రాజ్ సంస్థల ఏర్పాటు కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుంది. ఢిల్లీ, పాండిచ్చేరి శాసనసభలు వాటి పరిపాలనకు అవసరమైన చట్టాలను రూపొందించుకోవచ్చు. ఇతర కేంద్రపాలిత ప్రాంతాల్లో రాష్ట్రపతి నియమించిన అడ్మినిస్ట్రేటర్లు స్థానిక సంస్థలను ఏర్పాటు చేస్తారు.

**243-M అధికరణ:** షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలక మండళ్లు గల రాష్ట్రాల్లో స్థానిక సంస్థల ఏర్పాటుకు మినహాయింపులు ఉన్నాయి. నాగాలాండ్, మిజోరాం, మేఘాలయ వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ట్రైబల్ డెవలప్‌మెంట్ కౌన్సిళ్లు ఉన్నందున వాటిలో ఏర్పాటు చేయడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడి ఉంటుంది.

**243-N అధికరణ:** ఈ రాజ్యాంగ సవరణ అమల్లోకి వచ్చిన ఒక ఏడాది వరకు పాత శాసనాల కొనసాగింపునకు అవకాశం కల్పిస్తుంది. రాష్ట్ర శాసనసభ పాత శాసనాలను రద్దు చేసి కొత్త శాసనాలను రూపొందించుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు మౌలిక మార్పులు లేకుండా కొద్దిపాటి తేడాలతో తమ రాష్ట్రాలకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు చేర్పులు చేయవచ్చు. మధ్యప్రదేశ్‌లో అన్ని స్థాయిల్లో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

**243-O అధికరణ:** స్థానిక సంస్థల ఎన్నికల వివాదాలను పరిష్కరించడం కోసం ప్రత్యేక ట్రిబ్యునళ్ల ఏర్పాటును పేర్కొంటున్నది. మన రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టులకు ఆ అధికారం కల్పించింది అయితే న్యాయస్థానాలు ట్రిబ్యూనళ్లుగా విచారణ చేస్తాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ నియోజకవర్గాల ఏర్పాటును విచారించే అధికారం ఈ ట్రిబ్యునళ్లకు లేదు.

## మాదిరి ప్రశ్నలు

**1. భారత రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో గల విద్యుక్త అంశాలు?**
(గ్రూప్-2, 2008)

ఎ) 29 బి) 18 సి) 26 డి) 28

**2. భారతదేశంలోని స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి కిందివాటిలో ఏది అసత్యం?**

ఎ) భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థలో ఒక స్వతంత్రస్థాయి కలిగి ఉండదు.

బి) 3 స్థానిక ప్రభుత్వ సంస్థల్లో 30 శాతం సీట్లు మహిళలకు కేటాయించారు.

సి) స్థానిక సంస్థల ఆర్థిక వనరులను ఒక కమిషన్ కేటాయిస్తుంది.

డి) స్థానిక సంస్థల ఎన్నికలను ఒక కమిషన్ నిర్వహిస్తుంది.

**3. రాష్ట్ర ఆర్థిక (ఫైనాన్స్) సంఘాన్ని నియమించేది?**
(గ్రూప్ - 1, 1999)

ఎ) కంట్రోలర్, ఆడిటర్ జనరల్ బి) ప్రధానమంత్రి

సి) రాష్ట్ర ప్రభుత్వం

డి) భారత ఆర్థిక (ఫైనాన్స్) సంఘం

**4. నూతన పంచాయితీరాజ్ వ్యవస్థకు సంబంధించి 73వ సవరణను రాజ్యాంగంలోని ఏ భాగంలో చేర్చారు?**
(సివిల్స్ - 1996)

ఎ) 9వ బి) 10 వ సి) 11 వ డి) 12 వ

**5. ఇద్దరికంటే ఎక్కువ సంతానం కలిగినవారు స్థానిక సంస్థలకు పోటీ చేయడానికి అనర్హులని ఎప్పుడు ప్రకటించారు?**

ఎ) 1993 బి) 1994 సి) 1995 డి) 1996

**6. గ్రామపంచాయితీల అధికారాలు, విధులను తెలిపే అధికరణ?**

ఎ) 243 - H బి) 243 - G

సి) 243 - L డి) 243 - M

**7. ఎంపీటీసీ, జడ్పీటీసీ నియోజకవర్గాల్లో సీట్ల కేటాయింపునకు సంబంధించి ఔచిత్యాన్ని న్యాయస్థానంలో ప్రశ్నించరాదని పేర్కొనే అధికరణ?**

ఎ) 243 - M బి) 243 - N సి) 243-O డి) 243-P

**8. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?**

ఎ) రాష్ట్ర ప్రభుత్వం బి) కేంద్ర ఫైనాన్స్ కమిషన్

సి) గవర్నర్ డి) శాసనసభ

### సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఎ | 2 | ఎ | 3 | సి | 4 | ఎ | 5 | సి |
| 6 | బి | 7 | సి | 8 | సి | | | | |

# పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి..

పరిపాలన, ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ప్రాతిపదికలు స్థానిక స్వపరిపాలనా సంస్థలు. భారత రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాల్లోని 40వ అధికరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన విషయాలు పేర్కొన్నారు. స్థానిక పరిపాలన అనే అంశం రాష్ట్ర జాబితాలో ఉండటంతో వీటి ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఆధారపడి ఉండేది. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనలను అనుసరించి 1959లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మన దేశంలో పంచాయతీరాజ్ సంస్థలకు శ్రీకారం చుట్టారు. 1959 నుంచి 1964 వరకు ప్రారంభ స్ఫూర్తితో అనేక రాష్ట్రాలు వీటిని ఏర్పాటు చేసినప్పటికీ క్రమబద్ధంగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో స్థానిక స్వపరిపాలన కుంటుపడింది. జనతా ప్రభుత్వ కాలంలో నియమించిన అశోక్ మెహతా కమిటీ సూచనల అమలుతో స్థానిక స్వపరిపాలన పునరుజ్జీవన దశ ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల నిర్మాణం ఒకేవిధంగా లేకపోవడం, నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించకపోవడం, నిర్మాణ నిర్వహణలో మార్పులు, చేర్పులకోసం వివిధ కమిషన్‌లు అనేక సూచనలు చేశాయి. సి.హెచ్. హనుమంతరావు కమిటి జిల్లా ప్రణాళిక బోర్డుల ఏర్పాటుపై సూచనలు చేసింది. ప్రణాళిక వికేంద్రీకరణలో జిల్లా కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ లేదా రాష్ట్రమంత్రి చైర్మన్‌గా వ్యవహరించాలని సూచించింది.

అభివృద్ధి విషయంలో కలెక్టర్ కీలకపాత్ర పోషించాలని 1985లో ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన జి.వి.కె.రావు కమిటి సూచించింది. బి.డి.ఓ. పోస్టులను రద్దు చేయాలని కలెక్టర్ అధికారాల్లో కొన్నింటిని డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ అధికారికి బదిలీ చేయాలని తెలిపింది. స్థానిక సంస్థలకు నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. 1986లో రాజీవ్‌గాంధి ప్రభుత్వం నియమించిన ఎల్.ఎం.సింఘ్వి కమిటి, ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయడానికి ప్రణాళికల లక్ష్యాల సాధనలో స్థానిక సంస్థల ప్రాధాన్యత అనే అంశంపై అధ్యయనం చేసి 73వ రాజ్యాంగ సవరణకు అవసరమైన అనేక సూచనలు అందించింది.

- స్థానిక స్వపరిపాలనా సంస్థలకు రాజ్యాంగబద్ధత కల్పించాలి.
- గ్రామీణ పరిపాలనలో గ్రామసభలకు ప్రాధాన్యమివ్వాలి.
- స్థానిక సంస్థలకు నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి. న్యాయపంచాయతీలను ఏర్పాటు చేసి సాధారణ పరిపాలన నుంచి వేరు చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన వివాదాల పరిష్కారం కోసం ట్రిబ్యునళ్లు ఏర్పాటు చేయాలి.

సింఘ్వి కమిటి చేసిన సూచనలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించడం కోసం నాటి కేంద్రమంత్రి పి.కె.తుంగన్ నాయకత్వంలో 1987లో ఒక కమిటి నియమించారు. ఈ కమిటీల సూచనల ప్రకారం స్థానిక స్వపరిపాలనా సంస్థలకు రాజ్యాంగ బద్ధత కల్పించడం కోసం 64, 65 రాజ్యాంగ సవరణ బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. లోక్‌సభ 64వ సవరణ బిల్లును ఆమోదించగా రాజ్యసభ తిరస్కరించింది. 65వ సవరణ బిల్లు లోక్‌సభలో చర్చకొచ్చే సమయంలోనే ఆ సభ రద్దు కావడంతో ఆ బిల్లు కూడా రద్దయింది. 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వం 74వ రాజ్యాంగ సవరణ బిల్లుగా స్థానిక సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వడానికి ప్రయత్నించినప్పటికీ ఆ ప్రభుత్వం మధ్యలోనే అధికారాన్ని కోల్పోవడంతో గతంలో మాదిరిగానే బిల్లు ఆచరణకు నోచుకోలేకపోయింది.

1991లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన పి.వి.నర్సింహారావు ప్రభుత్వం రాజీవ్‌గాంధి కాలంలో ప్రవేశపెట్టిన బిల్లుల్లో అనేక మార్పులను చేస్తూ గ్రామీణ పరిపాలన సంస్థలైన పంచాయతీ రాజ్ సంస్థలకు 73వ రాజ్యాంగసవరణ ద్వారా రాజ్యాంగబద్ధతను కల్పించారు. 74వ రాజ్యాంగ సవరణ ద్వారా పట్టణ, నగరపాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు. 1992లో పార్లమెంట్ ఈ బిల్లులను ఆమోదించగా 17 రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సవరణలకు తమ ఆమోదాన్ని తెలిపాయి.

73వ సవరణ ద్వారా షెడ్యూల్ 11, 74వ సవరణ ద్వారా షెడ్యూల్ 12ను రాజ్యాంగంలో చేర్చారు. షెడ్యూల్ 11 ద్వారా పంచాయతీరాజ్ సంస్థలకు 29 అంశాలపై అధికారాలను బదిలీ చేస్తే షెడ్యూల్ 12 ద్వారా పట్టణ, నగరపాలక సంస్థలకు 18 విషయాలపై అధికారాల బదిలీ జరిగింది. 1992లో ఆమోదించిన చట్టాలు 1993 నుంచి అమల్లోకి వచ్చాయి.

### 73వ రాజ్యాంగ సవరణ ముఖ్యాంశాలు

243వ అధికరణ నిర్వచనాలను తెలుపుతుంది. జిల్లా, గ్రామం, గ్రామసభ, పంచాయతీ, జనాభా, మాధ్యమిక స్థాయి మొదలైన అంశాలకు చెందిన నిర్వచనాలను గవర్నర్ నోటిఫికేషన్ ద్వారా తెలుపుతారు.

**243–ఎ:** గ్రామసభ గురించి తెలుపుతుంది. రాష్ట్ర శాసనసభ శాసనం ద్వారా నిబంధనల ప్రకారం వచ్చిన అధికారాలు, విధులను నిర్వర్తించవచ్చు. ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి నమూనాగా పేర్కొనే గ్రామసభ గ్రామపంచాయతీకి శాసన శాఖ వంటిదిగా పేర్కొనవచ్చు. గ్రామప్రజలైన ఓటర్లు అందరికీ ప్రాతినిధ్యం వహించే సంస్థ. గ్రామ పరిపాలనా ప్రాధాన్యాలను నిర్ణయించడంలో గ్రామసభ కీలకమైంది.

**243–బి:** స్థానిక సంస్థల వ్యవస్థాపనలో మూడంచెల విధానం ఉండాలని పేర్కొంటుంది.

ఎ) గ్రామపంచాయతీ

బి) బ్లాక్/ పంచాయతీ సమితి/ మండలవ్యవస్థ (మాధ్యమిక స్థాయి వ్యవస్థ)

సి) జిల్లా పరిషత్

- పైన పేర్కొన్న వ్యవస్థల్లో మౌలిక వ్యవస్థకు భంగం కలగకుండా

SAKSHI

మార్పులు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుంది.

- 20 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో మాధ్యమిక వ్యవస్థల ఏర్పాటు విషయంలో మినహాయింపు ఉంది.

**243-సి:** పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణం గురించి తెలుపుతుంది. గ్రామపంచాయతీ ప్రెసిడెంటు, సభ్యులు, మాధ్యమిక స్థాయి అంటే మండల పరిషత్ సభ్యులు, జిల్లా పరిషత్ సభ్యులను ఓటర్లు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకొంటారు. జిల్లా పరిషత్ చైర్మన్, మాధ్యమికస్థాయి చైర్‌పర్సన్‌లను పరోక్ష పద్ధతి ద్వారా ఎన్నుకుంటారు.

- మూడు స్థాయిల్లోని సంస్థల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు సభ్యులుగా ఉంటారు.
- పై సంస్థల్లో మార్పులు రాష్ట్రాల శాసనసభలు శాసనాల ద్వారా చేసుకోవచ్చు.

**243-డి:** పంచాయతీరాజ్ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు కల్పించిన రిజర్వేషన్‌ల గురించి పేర్కొంటుంది. ఆయా పంచాయతీల ప్రాంతాల్లోని జనాభా శాతం అనుసరించి రిజర్వేషన్లు కేటాయించాలి. వెనకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలను ఆధారం చేసుకొని ఉంటుంది. మన రాష్ట్రంలో బీసీలకు మొత్తం స్థానాల్లో 34% రిజర్వు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేసిన స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో కూడా అంటే మొత్తం స్థానాల్లో 1/3 వంతు స్థానాలను మహిళలకు రిజర్వ్ చేయాలని ఈ అధికరణ పేర్కొంటుంది.

- 1959లో పంచాయతీ రాజ్ సంస్థలను మనదేశంలో ఏర్పాటు చేశారు.
- జిల్లా ప్రణాళికా బోర్డ్ చైర్మన్‌గా రాష్ట్రమంత్రి లేదా కలెక్టర్ వ్యవహరిస్తారు.
- 1991లో పి.వి. నరసింహారావు ప్రభుత్వం 73, 74వ రాజ్యాంగ సవరణలు చేసింది.
- 74వ రాజ్యాంగ సవరణ ద్వారా పట్టణ, నగర పాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతి పత్తిని కల్పించారు.

## మాదిరి ప్రశ్నలు

**1. స్థానిక స్వపరిపాలనా సంస్థలకు, వాటికి సంబంధించిన 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలు అన్వయించని రాష్ట్రాలు?** (గ్రూప్-1, 2004)

ఎ) గోవా, జమ్మూ-కాశ్మీర్, పాండిచ్చేరి
బి) ఢిల్లీ, గోవా, మిజోరాం, మేఘాలయ
సి) మేఘాలయ, ఢిల్లీ, నాగాలాండ్
డి) సిక్కిం, అస్సాం, మిజోరాం

**2. రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఎవరు నియమిస్తారు?** (గ్రూప్-1, 1999)

ఎ) కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్
బి) ప్రధానమంత్రి
సి) రాష్ట్ర ప్రభుత్వం
డి) భారత ఆర్థిక సంఘం

**3. కింది వాటిలో 73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని పంచాయతీ రాజ్ లక్షణం కానిది?** (సివిల్స్-1997)

ఎ) 20 లక్షలకు పైగా జనాభా ఉన్న రాష్ట్రాలకు మూడంచెల వ్యవస్థ
బి) ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వారి జనాభాకు సమానంగా రిజర్వేషన్లు
సి) స్థానిక సంస్థలకు ఆర్థిక వనరులను ఒక కమిషన్ కేటాయిస్తుంది.
డి) స్థానిక సంస్థలకు ఎన్నికలను ఒక కమిషన్ నిర్ధారిస్తుంది.

**4. పంచాయతీరాజ్‌కు సంబంధించి కింది వాటిలో 73వ రాజ్యాంగ సవరణ ప్రతిపాదించనిది?** (సివిల్స్ - 1997)

ఎ) వీటిలో 30 శాతం సీట్లు మహిళా అభ్యర్థులకు కేటాయించాలి
బి) వీటికి వనరుల కోసం రాష్ట్రాలు ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తాయి.
సి) ఈ సంస్థలకు ఎన్నికైనవారికి ఇద్దరికన్నా ఎక్కువమంది పిల్లలుంటే పదవులు కోల్పోతారు.
డి) రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థను రద్దుచేస్తే 6 నెలల్లోగా ఎన్నికలు జరపాలి.

**5. ప్రజాస్వామ్యం, అభివృద్ధిపై పంచాయతీరాజ్ సంస్థల పునరుజ్జీవనానికి 1986లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం నియమించిన సంఘానికి అధ్యక్షుడు ఎవరు?** (గ్రూప్-2-2008)

ఎ) సర్కారియా
బి) రాజమన్నార్
సి) జి.వి.కె.రావు
డి) ఎల్.ఎం.సింఘ్వి

**6. 1992లో చేసిన 73వ రాజ్యాంగ సవరణ చట్ట లక్షణం కానిది?** (గ్రూప్-2, 2008)

ఎ) గ్రామసభ
బి) రెండంచెల వ్యవస్థ
సి) రాష్ట్ర ఎన్నికల సంఘం
డి) స్త్రీలకు సీట్లను రిజర్వు చేయడం

**7. 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులో ఉన్న రాష్ట్రం?** (గ్రూప్-2, 2008)

ఎ) నాగాలాండ్
బి) ఒరిస్సా
సి) మేఘాలయ
డి) మిజోరాం

**8. బ్లాక్‌స్థాయి అభివృద్ధి అధికారి (BDO) పోస్టును రద్దు చేయాలని సూచించిన కమిటీ?**

ఎ) దంత్‌వాలా
బి) హనుమంతరావు
సి) జి.వి.కె.రావు
డి) ఎల్.ఎం.సింఘ్వి

**9. పంచాయతీరాజ్ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించే అధికరణ?**

ఎ) 243 (d)
బి) 243 (e)
సి) 243 (a)
డి) 243 (f)

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 సి | 2 సి | 3 బి | 4 సి | 5 డి |
| 6 బి | 7 బి | 8 సి | | |

SAKSHI

# 73వ సవరణ-ముఖ్యాంశాలు

రాజీవ్‌గాంధీ, వి.పి.సింగ్, పి.వి.నర్సింహారావుల ప్రభుత్వాల కాలంలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణల బిల్లులు, 1992లో 73వ సవరణ బిల్లుగా మారింది. రాష్ట్రపతి ఆ బిల్లుకు 20 ఏప్రిల్ 1993న ఆమోదం తెలిపారు. 24 ఏప్రిల్ 1993 నుంచి అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగ చట్టంలో 9వ భాగంలో, 243 నిబంధనల నుంచి 243 'ఒ' వరకు పొందుపరిచారు. పంచాయితీ విధులను 11వ షెడ్యూల్‌లో వివరించారు.

## ముఖ్యాంశాలు

**1. నిర్వచనాలు (నిబంధన 243)**

- ఈ నిబంధనలో జిల్లా, గ్రామసభ, మధ్యస్థాయి, పంచాయత్, పంచాయత్ ఏరియా, జనాభా, గ్రామం వంటి ఏడు పదాలను నిర్వచించారు.

**2. గ్రామసభ (నిబంధన 243ఎ)**

- గ్రామ పంచాయితికి దిగువ స్థాయిలో ఉంటుంది
- గ్రామ పంచాయితీలో నమోదైన వ్యక్తులందరు సభలో సభ్యులు
- గ్రామసభకు అధ్యక్షుడు సర్పంచ్. కార్యనిర్వహకుడుగా పంచాయత్ సెక్రటరీ వ్యవహరిస్తాడు
- ప్రస్తుతం గ్రామసభ ఏడాదికి మూడుసార్లు సమావేశం అవుతుంది
- రాష్ట్ర శాసనసభలు పొందుపర్చిన విధులను గ్రామసభ చేపడుతుంది. గ్రామానికి సంబంధించిన అవసరాలను తీర్చడానికి కావలసిన సౌకర్యాలు కల్పించాలని సిఫారసు చేస్తుంది.

**3. పంచాయితీల ఏర్పాటు (నిబంధన 243బి)**

- మూడంచెల పద్ధతిన ఏర్పాటు అవుతుంది.
- గ్రామస్థాయిలో గ్రామ పంచాయితీ, మధ్యస్థాయి (ఏ పేరైనా ఉపయోగించుకోవచ్చు), జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్‌లు

**4. పంచాయితీల నిర్మాణం (నిబంధన 243సి)**

- 243 సి నిబంధన ప్రకారం రాష్ట్రాలు పంచాయితీల నిర్మాణాన్ని చేపడుతాయి.
- పంచాయతీ ప్రాంతాన్ని కొన్ని భాగాలుగా(వార్డులుగా) విభజిస్తుంది. ఆ వార్డుల నుంచి సభ్యులను ప్రత్యక్షంగా ఎన్నుకొంటారు.
- గ్రామ, మధ్య, జిల్లా స్థాయిలకు సభ్యులను ప్రత్యక్షంగా ఎన్నుకొంటారు.
- మధ్యస్థాయి, జిల్లా స్థాయిల అధ్యక్షులను పరోక్షంగా ఎన్నుకొంటారు.
- పంచాయితీ అధ్యక్షుల ఎన్నిక విధానాన్ని రాష్ట్ర శాసనసభలు నిర్ణయిస్తాయి.

**5. సీట్లు-రిజర్వేషన్ (నిబంధన 243డి)**

- జనాభా ప్రాతిపదికపై షెడ్యూల్డ్ కులాలు, జాతులకు కొన్ని స్థానాలు రిజర్వ్ చేస్తారు.
- స్త్రీలకు 1/10 వంతు స్థానాలను కేటాయించారు.
- పంచాయితీ అధ్యక్ష పదవుల్లో షెడ్యూల్డ్ కులాలు, జాతులకు చెందిన స్త్రీలకు 1/10 వంతు సీట్లు కేటాయించారు.
- పంచాయితీ సంస్థల్లో వెనుకబడిన తరగతులకు కేటాయించాల్సిన స్థానాలను ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

**6. పదవీకాలం (నిబంధన 243ఇ)**

- పంచాయితీ సంస్థల పదవీకాలం ఐదేళ్లు.
- పదవీకాలం పూర్తయిన తర్వాత, ఒకవేళ రద్దయితే ఆరునెలల లోపు మళ్లీ ఎన్నికలు నిర్వహించవచ్చు.

**7. అనర్హతలు (నిబంధన 243ఎఫ్)**

- రాష్ట్రం అనర్హులుగా ప్రకటించిన వ్యక్తులు పంచాయితీ ఎన్నికల్లో పాల్గొనడానికి అనర్హులు.
- 25 ఏళ్లకంటే తక్కువ వయసు ఉన్నవారు.

**8. విధులు-పంచాయితీల బాధ్యత (నిబంధన 243జి)**

రాజ్యాంగ చట్ట నిబంధనలను అనుసరించి

- రాష్ట్ర శాసనసభలు పంచాయితీ సంస్థలకు విధులను కేటాయించాయి.
- ఆర్థిక అభివృద్ధి, సామాజిక న్యాయాల కోసం ప్రణాళికలను తయారు చేయడంలో విధులను చేపట్టాలి.
- పంచాయితీ విధులను 11వ షెడ్యూల్‌లో పొందుపరిచారు.

**9. పంచాయితీలు-పన్నులను విధించడం (నిబంధన 243హెచ్)**

- పన్నులను విధించడం, వసూలు చేయడం, సుంకాలను, ఫీజులను వసూలు చేయడం మొదలైన వాటిని పంచాయితీలకు కల్పించాలి.
- రాష్ట్ర ప్రభుత్వాలు విధించి, వసూలు చేసిన పన్నులు, డ్యూటీలు, ఫీజులు పంచాయితీలకు ఇవ్వాలి.
- రాష్ట్ర సంఘటిత నిధి నుంచి గ్రాంట్స్-ఇన్-ఎయిడ్, ఇతర నిధులను పంచాయితీలకు కేటాయించాలి.

**10. ఆర్థిక సంఘం ఏర్పాటు (నిబంధన 243 ఐ)**

- పంచాయితీల ఆర్థిక స్థితిగతులను సమీక్షించడానికి గవర్నర్లు ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.
- పంచాయితీల మధ్య పన్నుల పంపిణీ, పంచాయితీలకు అప్పగించిన పన్నులు, డ్యూటీలు, ఫీజులను నిర్ణయించడం, గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ ఆధారంగా నిధుల పంపిణీ మొదలైనవి ఆర్థిక సంఘం విధులు.

**11. ఆడిట్ నిర్వహణ (నిబంధన 243జె)**

- పంచాయితీల్లో ఆడిట్ నిర్వహించడం
- రాష్ట్ర శాసనసభలు ఆడిట్ విధానంలో చట్టాలను రూపొందిస్తాయి.

**12. ఎన్నికలు (నిబంధన 243కె)**

SAKSHI

ఈ నిబంధనలోని అంశాలు..

- ఎన్నికల జాబితా రూపకల్పన, నిర్వహణ, నియంత్రణ
- ఎన్నికల నిర్వహణలో విధి, విధానాల రూపకల్పన
- ఎన్నికల నిర్వహణకు గవర్నర్ ఎన్నికల అధికారిని నియమించడం

**13. రాష్ట్రాలకు వర్తించడం (నిబంధన 243ఎల్)**

- ఈ నిబంధన ప్రకారం అన్ని రాష్ట్రాలకు ఈ సవరణ వర్తించాలని రాష్ట్రపతి ఉత్తర్వులు అందుతాయి.

**14. కొన్ని రాష్ట్రాలు, ప్రాంతాలకు వర్తించవు (నిబం ధన 243ఎమ్)**

- ఈ సవరణ జమ్ము కాశ్మీర్, నాగలాండ్, మేఘాలయ, మిజోరం మొదలైన రాష్ట్రాలకు వర్తించదు.
- షెడ్యూల్డ్ ఏరియాలకు, గిరిజన ప్రాంతాలకు వర్తించదు.
- మణిపూర్ కొండ ప్రాంతానికి వర్తించదు (జిల్లా కౌన్సిల్ ఉండటం వల్ల)
- డార్జిలింగ్ జిల్లాకు వర్తించదు (డార్జిలింగ్ గోర్కా హిల్ కౌన్సిల్ ఉండటం వల్ల) Darjeeling Gorka Hill Council

**15. చట్టాలను, పంచాయితీలను నడిపించడం (నిబంధన 243ఎన్)**

- ఈ సవరణ 24 ఏప్రిల్ 1993 నుంచి అమలులోకి వస్తుందని 243ఎన్ నిబంధనల తెలుపుతుంది.

**16. కోర్టులు జోక్యం చేసుకోరాదు (నిబంధన 243ఒ)**

- ఈ నిబంధన ప్రకారం సవరణలో పొందుపర్చిన అంశాలపై కోర్టులు జోక్యం చేసుకోరాదు.
- పంచాయితీ ఎన్నిక విధానంపై కూడా కోర్టులు ఏ విధంగాను జోక్యం చేసుకోరాదు.

## పదకొండో షెడ్యూల్

ఈ షెడ్యూల్‌లో పంచాయితీలు చేపట్టాల్సిన 29 విధులను పొందు పరిచారు. అవి

1) వ్యవసాయం
2) భూ వినియోగం, భూ సంస్కరణలను అమలు చేయడం
3) మధ్యతరహా నీటి పారుదల, నీటి నిర్వహణ
4) పశుగణాభివృద్ధి
5) చేపల పెంపకం
6) సామాజిక అడవుల పెంపకం
7) మధ్యతరహా అటవీ ఉత్పత్తి
8) చిన్న పరిశ్రమలను అభివృద్ధి చేయడం
9) ఖాదీ, గ్రామ, కుటీర పరిశ్రమలను అభివృద్ధి పరచటం
10) గ్రామీణ గృహనిర్మాణం
11) తాగునీటి సరఫరా
12) వంటచెరకు, గ్రాసం
13) రోడ్లు, కల్వర్టులు, వంతెనలను నిర్మించడం
14) గ్రామీణ విద్యుత్
15) కృత్రిమ ఇంధన ఏర్పాటు
16) పేదరికాన్ని నిర్మూలించే పథకం
17) విద్య-ప్రాథమిక, సెకండరీ పాఠశాలలను నిర్వ హించడం
18) సాంకేతిక శిక్షణ సంస్థలు
19) వయోజనులు, నాన్-ఫార్మల్ ఎడ్యుకేషన్
20) గ్రంథాలయాల నిర్వహణ
21) సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం
22) మార్కెట్‌లు, సంతల ఏర్పాటు
23) ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం
24) కుటుంబ సంక్షేమం
25) మహిళలు, పిల్లల అభివృద్ధి కార్యక్రమాలు
26) సాంఘిక సంక్షేమం
27) వెనుకబడిన తరగతులకు సంక్షేమ కార్యక్రమాలు
28) ప్రభుత్వ సరఫరా విధానం
29) సామాజిక ఆస్తులను నిర్వహించడం

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**1.73వ సవరణ బిల్లును రాష్ట్రపతి ఎప్పుడు ఆమోదించారు?**

ఎ) 20 ఏప్రిల్ 1993 బి) 24 ఏప్రిల్ 1993
సి) 20 ఏప్రిల్ 1994 డి) 24 మార్చి 1993

**2.73వ సవరణ బిల్లు గురించి రాజ్యాంగ చట్టంలో ఏ భాగంలో, ఏ నిబంధనలో పొందుపరిచారు?**

ఎ) 9ఎ భాగం-243 నుంచి 243 'ఒ' వరకు
బి) 9వ భాగం-243 నుంచి 243 'ఒ' వరకు
సి) 9వ భాగం-243 నుంచి 243 'ఎమ్' వరకు
డి) 10వ భాగం 243 నుంచి 243 'జడ్' వరకు

**3.గ్రామసభ ప్రస్తుతం సంవత్సరానికి ఎన్నిసార్లు జరుగుతుంది?**

ఎ) ఆరు సార్లు బి) రెండు సార్లు
సి) మూడు సార్లు డి) నాలుగు సార్లు

**4.మధ్యస్థాయి వ్యవస్థ ఏర్పడటానికి ఎన్ని లక్షల జనాభా ఉండాలి?**

ఎ) 15 బి) 30 సి) 25 డి) 20

**5.జిల్లా పరిషత్ అధ్యక్షుడిని ఏ విధంగా ఎన్నుకొంటారు?**

ఎ) పరోక్షంగా బి) ప్రత్యక్షంగా
సి) పరోక్షం-ప్రత్యక్షం డి) ఏదీ కాదు

**6.జనాభా ప్రాతిపదికపై కొన్ని సీట్లను ఎవరికి రిజర్వ్ చేస్తారు?**

ఎ) మైనార్టీలకు బి) షెడ్యూల్డ్ కులాలకు, గిరజనులకు
సి) ఓబీసీలకు డి) వెనుకబడిన తరగతులకు

**7.పంచాయితీ చేపట్టాల్సిన విధులను గురించి ఏ షెడ్యూల్‌లో పొందు పరిచారు?**

ఎ) 10వ బి) 9వ
సి) 12వ డి) 11వ

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|---|
| | A | B | C | D | A | B | D |

SAKSHI